Digital, tmedia.net.in
# టీ-మీడియా
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 139
సంచిక : 251
పేజీలు : 3
బుధవారం, మే 27, 2026
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

## మండలంలో స్త్రీశక్తి భవనాలకు భూమి పూజలు

**టి మీడియా, మే 26, సత్తుపల్లి**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీశక్తి భవన నిర్మాణాలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు మంగళవారం సత్తుపల్లి మండలంలోని రుద్రాక్షపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రుద్రాక్షపల్లి, సత్యంపేట, గౌరి గూడెంగూడెం గ్రామ పంచాయతీల్లో స్త్రీశక్తి భవన నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఏపిఎం జ్యోతి, సీసీలు గ్రామ సెక్రటరీలు, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విపత్తులు ఎదుర్కొనేందుకు కార్యాచరణ

### -జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**టి మీడియా, మే 26, ఖమ్మం:**రానున్న వర్షాకాలంలో సంభవించే వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరద విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారు లతో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి గతంలో ఖమ్మం జిల్లాలో సంభవించిన భారీ వరదలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. విపత్తుల సమయంలో ముందస్తు సిద్ధతే ప్రాణ నష్టాన్ని తగ్గించే మార్గమని పేర్కొన్నారు.వరదలు ముందస్తు హెచ్చరికలు లభించే విపత్తులని, సరైన ప్రణాళికతో సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. వరదల సమయంలో ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడమే ముఖ్య బాధ్యత అని అన్నారు. మానవ ప్రాణాలు, పశువుల ప్రాణనష్టం జరగకుండా చూడడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి దానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలు కీలకంగా పనిచేయాలని పేర్కొన్నారు. మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించి నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. 1077 టోల్ ఫ్రీ నంబర్‌ను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. అత్యవసర సమయాల్లో వెంటనే సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారుల కాంటాక్ట్ బుక్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.వరదల సమయంలో అవసరమైన నివేదికలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముంపుకు గురయ్యే గ్రామాలు, ప్రభుత్వ సంస్థలు, సంబంధాలు తెగిపోయే గ్రామాల జాబితా, కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇళ్ల వివరాలు ముందు గానే సిద్ధం చేయాలని సూచించారు. ఎన్ని కుటుంబాలను తరలించాల్సి వస్తుందో, ఎన్ని పునరావాస కేంద్రాలు అవసరమవు తాయో, అందులో అవసరమైన సౌకర్యాలు ఏమిటో అన్న వివరాలతో ముందస్తు నివేదికలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.సంబంధాలు తెగిపోయే గ్రామాల్లో అవసరమైన నిత్యావసర వస్తువులు ముందుగానే తగినంత నిల్వ ఉంచాలని సూచించారు. కమ్యూనికేషన్ కోసం ప్రత్యేక వ్యక్తిని నియమించాలని ఆదేశించారు. అన్ని పెట్రోల్ బంకులను అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు. వరదల సమయంలో అత్యవసర ఖర్చుల కోసం సంబంధిత శాఖలకు జిల్లా యంత్రాంగం ముందస్తు నిధులు అందజేస్తుందని,వాటిని బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు.ప్రతి మండలంలో ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీఓ, తహసీల్దార్, పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు సభ్యులుగా మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా మండలాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.పాత ఇళ్లు కూలిపోవడం వల్ల ప్రాణనష్టం సంభవిస్తున్నందున కూలిపోయే ప్రమాదంలో ఉన్న భవనాలను ముందుగానే గుర్తించి నోటీసులు జారీ చేయాలని సూచించారు. వరద నీరు ప్రవహించే కల్వర్టులు, క్రాస్ రోడ్లు, లోతట్టు రహదారుల వద్ద ప్రజలు దాటేందుకు ప్రయత్నించి ప్రమాదాలకు గురవుతున్నారని, అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి వరదల సమయంలో పూర్తిగా మూసివేయాలని



తెలిపారు. ప్రజలు దాటరాదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రతి మండలంలో భారీ చెట్లను గుర్తించి కొమ్మలు తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో వుడ్ కట్టింగ్ యంత్రం అందుబాటులో ఉండాలని తెలిపారు. అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రదేశాల్లో అవసరమైన డిమార్కేషన్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వర్షాకాలంలో పెచ్చులు ఊడిపోయే ప్రమాదంలో ఉన్న పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి ప్రమాదకర గదులను వినియోగించరాదని సూచించారు. ముంపుకు గురయ్యే పాఠశాలల విషయంలో స్థానిక పరిస్థితులను బట్టి సెలవులు మంజూరు చేయాలని తెలిపారు.లోతట్టు, దూర ప్రాంత గ్రామాలు, కట్ ఆఫ్ గ్రామాలను ముందుగానే గుర్తించి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అవసరమయ్యే వారికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వరదల అనంతరం వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అన్ని రహదారులపై గుంతలను పూడ్చాలని, తాగునీటి పైప్‌లైన్‌లకు నష్టం వాటిల్లితే వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.గత అనుభవాల ఆధారంగా ముంపు గ్రామాలు, ప్రమాద ప్రాంతాలను గుర్తించి సమీపంలోనే పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తాళ్లు, టార్చ్‌లైట్లు, బోట్లు వంటి అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని,ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు ఒక కేంద్రంలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .ప్రతి మండలంలో మంచి ఈత తెలిసిన వ్యక్తుల జాబితా సిద్ధంగా ఉంచాలని సూచించారు. విపత్తు సమయంలో హీరోలాగా ప్రవర్తించడం ప్రమాదాన్ని పెంచుతుందని, వాలంటీర్లు క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు. ముందస్తు సిద్ధతతో 99 శాతం ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.వాగులు, చెరువులు, ఎగువ జిల్లాల నీటి మట్టాలు, ట్రిగ్గర్ పాయింట్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వాగులతో అనుసంధానమైన చెరువుల నీటి మట్టాలను కూడా క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. చెరువు కట్టల్లో బలహీనతలు ఉంటే వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులకు గండిపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వరదల అనంతరం దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉంటుందని, మున్సిపల్, పంచాయతీ శాఖలు వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని, తాగునీటి లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూలి వరదల సమయంలో రాకపోకలు నిలిచిపోయే కట్ ఆఫ్ రహదారుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైనచోట్ల డైవర్షన్ బోర్డులు

మిగతా 3లో

# అక్రమాల ఆర్వో ప్లాంట్లు

### -కనీస ప్రమాణాలు కరవు
### - అనుమతులు అంతంత మాత్రమే

**టి మీడియా, మే 26, ఖమ్మం :**అపరిశుభ్ర వాతావరణంలో ప్రైవేటు ఆర్వో ప్లాంట్లు నిర్వహిస్తున్నారు.ఖమ్మం లో 180కి పైగా ప్లాంట్లకు కనీసం అనుమతులే లేవు. ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఏటా జనం డయేరియా, ఇతర అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. ఇదో పెద్ద సమస్యగా తయారైనా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.

**180కి పైగా అనధికార ఆర్వో ప్లాంట్లు**

**పంపుల్లో** వచ్చే నీటిలో కలుషిత పదార్థాలు కలుస్తాయనో, ఆర్వో ప్లాంట్ల నీళ్లయితేనే పరిశుభ్రంగా ఉంటాయన్న ఆలోచనతో చాలామంది ప్రైవేటు ఆర్వో ప్లాంట్ల నుంచి నీళ్లు కొని తెచ్చుకుంటున్నారు. అయితే వీటిలో ప్రమాణాలు పాటించకపోవడంతో జనం తరచూ అనారోగ్యం బారిన పడుతున్నారు. నగరాల్లో అనుమతుల్లేకుండానే 180కి పైగా ఆర్వో ప్లాంట్లు ఉన్నాయి . వీటిలో నీరు నాణ్యంగా లేక డయేరియా ప్రబలుతోంది. ఏటా వేసవిలో ఇదో పెద్ద సమస్యగా తయారైనా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.



**ప్రబలుతున్న డయేరియా కేసులు**

అపరిశుభ్ర నీటిలో డయేరియా వందల మంది ఆసుపత్రి పాలయ్యారు. లైసెన్సు లేని 51 ఆర్వో ప్లాంట్లను అప్పట్లో అధికారులు మూసేశారు. గత రెండేళ్లలో భారీగా నమోదైన డయేరియా కేసుల నేపథ్యంలో ఆర్వో ప్లాంట్లపై ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేస్తామని అప్పట్లో అధికారులు ప్రకటించారు. ఈ నంబర్లు ఆర్వో ప్లాంట్లలోనూ అందరికీ కనిపించేలా పెడతామన్నారు. రెండేళ్ల

మిగతా 3లో



## రాత్రి సమయంలో
# మొక్కజొన్న అన్‌లోడింగ్

### - జిల్లా కలెక్టర్ అంకిత్

**టి మీడియా, మే 26, లక్ష్మీదేవిపల్లి:** మండలంలోని బంగారు చిలక మొక్కజొన్న నిల్వ గోడౌన్‌తో పాటు ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు.బంగారు చిలక మొక్కజొన్న గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్, గోడౌన్‌కు చేరుతున్న మొక్కజొన్న లారీల అన్‌లోడింగ్

మిగతా 3లో



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**టీ మీడియా,మే26, సింగరేణి (కారేపల్లి):**రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం గుంపెళ్ళగూడెంలో సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది.గుంపెళ్ళగూడెంకు చెందిన కున్సోత్ సీతారాం(45) తన మోటార్ సైకిల్‌పై ఇల్లందు వెళ్ళి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో గ్రామ సమీపంలోని మూలమలుపు వద్ద మోటర్ సైకిల్ అదుపుతప్పి రోడ్డుపై పడి పోయాడు.దీంతో తీవ్రగాయాలైన సీతారాం అక్కడి అక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.



## వడదెబ్బ ఇద్దరు జీపి వర్కర్లు మృతి

**టీ మీడియా,మే26,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో ఇద్దరు జీపి వర్కర్లు మంగళవారం వడదెబ్బకు మృతి చెందారు.దుబ్బతండా గ్రామపంచాయతీ మల్టిపర్సర్ వర్కర్ బానోత్ రమేష్ (39) మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో ఉన్న భార్య పిల్లల వద్ద వెళ్ళి వస్తుండగా వడ్డదెబ్బతగిలి వాంతులు అయ్యాయి.అలాగే ఇంటికి వస్తున్న క్రమంలో పూల్లురు గ్రామం వద్ద స్పృహతప్పి బండి మీద నుండి క్రిందపడిపోయి మృతి చెందాడు. ప్రమాదాన్ని గమనించిన చట్టుపక్కల వారు ఆసుపత్రికి తరలించేయత్నం చేయగా అప్పటికే మృతి చెందాడు.రేలకాయలపల్లికి చెందిన పాయం వెంకటనర్సయ్య(54) కు వడ దెబ్బతగిలి మూడు రోజులు ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించటంతో మంగళవారం మృతి చెందాడు. మృతుడు వెంకటనర్సయ్య కుటుంబానికి తక్షణ సాయం క్రింద రూ.10వేలు సర్పంచ్ తేజావత్ శిరిష రమేష్, ఉపసర్పంట్ జర్పల కస్నా, కార్యదర్శి డీ.రమేష్ లు అందజేశారు.



## క్యూబిక్ మీటర్ కి 400 రూపాయలు ధర పెంచాలి

### ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహ మూర్తి

**టీ మీడియా, మే26, ములుగు బ్యూరో** :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గోదావరిలో డీసెల్టింగ్ పేరుతో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఆదివాసి నావ నిర్మాణ సేన ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాన రహదారిపై ఆదివాసి మహిళలు, రైతులు, మత్స్యకారులు,భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి మాట్లాడుతూ జాతీయ క్రీమ్ క్రిమినల్ ఉత్తర్వులు పర్యావరణ నిబంధనలకు ఏకాంతం చేస్తూ డీసెల్టింగ్ పేరుతో గోదావరిలో ఇసుక తవ్వకాలు ఇవ్వడం కాదా అని ప్రశ్నించారు.

పర్యావరణ అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టరాదని గౌరవ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చింది. అయినప్పటికీ, ప్రాజెక్ట్ ఎగువ భాగాన ఉన్న వెంకటాపురం మండలంలో గోదావరి నదిలో డీ-సిల్టింగ్ పేరుతో భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు ప్రారంభించారు. వెంకటాపురం మండలం 5వ షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్నది. పీసా చట్టం 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీలో భూమి, వనరులు గిరిజనులకే సొంతం. కానీ మా గ్రామ సభల అనుమతి లేకుండా, గిరిజనేతరులకు మేలు చేసే విధంగా డీ-సిల్టింగ్ అనుమతులు ఇచ్చారు డి ఎల్ ఎస్సి సమావేశం నిర్వహణ, ఐదు హెకటర్ల లోపు రిచ్ లకు జాయింట్ సర్వే చెయ్యాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఏ ఎన్ ఎస్ నాయకులు, కుంజ మహేష్, మోడెం నాగరాజు, మండల అధ్యక్షులు ముర్రం రాజేష్, ముర్రం రామలక్ష్మి, పద్మ, కనీతి శంకర్, సుభద్ర, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



### -బాల్య వివాహాల నిర్మూలన, పోషకాహారంపై అవగాహన

**టీ మీడియా,మే26, ముదిగొండ :** స్థానిక సువర్ణపురం గ్రామంలో మంగళవారం నాడు "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మహిళలు, కిషోర బాలికలు, పిల్లల ఆరోగ్యం మరియు సామాజిక భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రక్తహీనత నివారణకు పోషకాహార ప్రదర్శన: కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లల్లో రక్తహీనతను నివారించే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా 'పోషకాహార ప్రదర్శన'ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు రోజువారీగా తీసుకోవాల్సిన పౌష్టికాహారం, విటమిన్లు, మరియు ఐరన్ ప్రాముఖ్యత గురించి వివరించి, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.

**"బాల్య వివాహం - బతుకు ఆగం" పై అవగాహన**

అనంతరం కిషోర బాలికలు, గ్రామ పెద్దలతో "బాల్య వివాహం – బతుకు ఆగం" అనే అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చట్టప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని అధికారులు స్పష్టం చేశారు. తక్కువ వయసులో వివాహాలు చేయడం వల్ల అబార్షన్లు జరగడం, శిశు మరణాలు సంభవించడం, పుట్టే బిడ్డలు తక్కువ బరువుతో పుట్టడం వంటి తీవ్రమైన ఆరోగ్యపరమైన అనర్ధాలు కలుగుతాయని వారు వివరించారు.బాల్య వివాహాలను ప్రోత్సహించడం, జరిపించడం చట్టరీత్యా నేరమని అధికారులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి పెళ్లి చేసిన తల్లిదండ్రులకు, బంధువులకు, పురోహితులకు రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా కూడా విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఆపదలో ఉన్నప్పుడు మరియు బాల్య వివాహాలను అడ్డుకోవడానికి గ్రామస్తులు వెంటనే స్పందించి టోల్ ఫ్రీ నంబర్లు 1098 (చైల్డ్ లైన్), 100 (పోలీస్), 181 (మహిళా హెల్ప్ లైన్) లకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం చివరలో అధికారుల ఆధ్వర్యంలో అందరిచేత 'పోషణ ప్రతిజ్ఞ' చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ జి.ఎస్. శాంతి, సూపర్వైజర్ బి. గోపమ్మ, ఏఎల్ఎంఎస్సీ కమిటీ సభ్యురాలు పద్మకుమారి, ఆశా కార్యకర్తలు, వివో సభ్యులు, అంగన్వాడీ టీచర్లు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## వడ దెబ్బకు ఒకరు మృతి

**టీ మీడియా, మే26, ములుగు బ్యూరో :**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని సూరవీడు కాలనీ గ్రామానికి చెందిన తాటి నరేష్,అనే వ్యక్తి వడ దెబ్బతో మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం తాటి నరేష్, తండ్రి చిన్ని, వయసు, (34),కులం ఎస్టీ కోయ, వృత్తి ట్రాక్టర్ డ్రైవర్, అను వ్యక్తి సోమవారం రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామం లో ఇసుక తొలకాలకు వెళ్లి రాత్రి 8:00గంటల కు వచ్చి భోజనం చేసి పడుకున్నాడని తెలిపారు. మంగళవారం ఉదయం 6:00గంటలకు మృతుడి భార్య అయినా తాటి భవాని నిద్ర లేచి చూడగానే తన భర్త అయినా మృతుడు మంచం మీదనే చేతులు, లాక్కువచ్చి చనిపోయి ఉండటం గమనించానని తెలిపారు. మృతుడు తాటి నరేష్ ని గమనించిన తన తండ్రి, కుటుంబ సభ్యులు ఆ గ్రామం లోని ఆశా వర్కర్ కి సమాచారం అందించారు. ఆశా వర్కర్ మృతుడిని పరిశీలించి మృతుడు అప్పటికే మరణించినట్లు తెలిపారు. మృతుడు సోమవారం రోజు ఎండలో ఇసుక ట్రాక్టర్ తొలకం వలన వడదెబ్బ తగిలి రాత్రి పడుకున్న తర్వాత నిద్ర లో నే మరణించినట్లు, తండ్రి తెలిపారు. తన తండ్రి పిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై కె తిరుపతి రావు తెలిపారు.




## బోర్ వెల్ మంజూరు చేసిన ఎంపీ

### -కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్

**టీ మీడియా,మే26,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని తులిస్య తండా గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నిధుల నుంచి బోర్ వెల్ మంజూరు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ ఎంపీ కి వినతిపత్రం ద్వారా తెలియజేయగా, ఖమ్మం ఎంపీ సానుకూలంగా స్పందించి బోర్ వెల్ వేసేందుకు నిధులు కేటాయించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ తో పాటు వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు ఎంపీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ నాగులు,పల్యా శివాజీ,కస్న, వెంకటేష్ ,వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల కోర్కెలను వెంటనే పరిష్కరించాలి: జయమ్మ



**టీ మీడియా, మే 26,కూసుమంచి :** దీర్ఘకాల అపరిస్కృత కోర్కెలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కూసుమంచి మండల ఐ కె.పి, వి ఓ ఏ ల సంయుక్త కార్యాచరణ కమిటీ అధ్యక్షురాలు వడ్డే బోయిన జయమ్మ డిమాండ్ చేశారు. డిమాండ్స్ పరిష్కారం కోసం చేస్తున్న కూసుమంచి మండల వి వో ఏ ల శాంతి యుత నిరవధిక సమ్మె 5 వ రోజు మంగళవారం భిక్షాటన నిరసన విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ కుటుంబ పోషణ కోసం ఇప్పటికే చేసిన లక్షల రూపాయల అప్పు వడ్డీలకే, ప్రభుత్వం ఇస్తున్న 5 వేల రూపాయలు చెల్లిస్తున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తమ వేతనం 26 వేల రూపాయల వరకు పెంచాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ ఆర్ పాలసీ వర్తింప చేసి, అర్హులైన వి.ఓ.ఏ లను సీ సీ లుగా పదోన్నతి కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. వి వో ఏ ప్రతి ఒక్కరికి 20 లక్షల రూపాయల వరకు సాధారణ ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ఆమె కోరారు.58 జి ఓ ను సవరించి, వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని, లేనిచో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. 6 వ. రోజు బుధవారం వంట వార్పుతో తమ శాంతియుత నిరవధిక సమ్మె చేయనున్నట్లు కూసుమంచి మండల ఐ కె పి, వి ఓ ఏ సంయుక్త కార్యచరణ కమిటీ అధ్యక్షురాలు చెప్పారు. ఈ సమ్మెకు కూసుమంచి మండల ఏ పి ఎం ఆర్ శ్రీనివాసరావు, సి సి లు బి శ్రీను, కె సుధాకర్ రావు, డి వెంకటేశ్వర్లు ఎస్.కె మెహిరీషి బేగం డి మంగమ్మ ,ఏ హరికృష్ణ లు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ ఉపాధ్యక్షురాలు డి రజిని, ప్రధాన కార్యదర్శి లోడిగా మంగతాయి సహాయ కార్యదర్శి ఎస్కె నసీమా కోశాధికారి గోపే ప్రమీల, వివో ఏ లు రమణ, మహాలక్ష్మి, పద్మ ప్రసన్న, బొల్లికొండ నాగమణి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.




## ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

**-సిఐటియు కన్వీనర్ మురహరి రఘు**

**టి మీడియా, మే 26, దమ్మపేట:** పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించి కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్ చేశారు. సోమవారం సి ఐ టి యు మండల కమిటీ సమావేశం విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ 2021 లో కనీస వేతనాలు సలహా మండలి పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించే జీవోలు విడుదల చేయాలని కోరారు.పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, 1948 కనీస వేతనాలు చట్టం, సుప్రీం కోర్టు తీర్పులకు అనుగుణంగా శాస్త్రీయంగా వేతనాలు లెక్కిస్తే ముప్పైరెండు వేలరూపాయలకు పెరగాల్సి ఉండగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నామ మాత్రంగా పెంచిందని అన్నారు. తాజాగా కర్ణాటక ప్రభుత్వం కార్మికుల కు అరవై శాతం వేతనాలు పెంచిందని, పెరిగిన కర్ణాటక ప్రభుత్వం వేతనాలు ను పరిగణలోకి తీసుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆదినారాయణ, ఈశ్వరమ్మ, నాగు, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలు

**టీ మీడియా,మే26, భద్రాచలం**:

14 సంవత్సరాలు దాటిన బాలికలు తప్పనిసరిగా హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం వలన భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ నుంచి విముక్తి పొందవచ్చునని అలాగే తల్లిదండ్రులు ఆడపిల్లలకు యుక్త వయసు వచ్చినప్పుడే వివాహాలు చేయాలని భద్రాచలం సర్పంచ్ పూణేం కృష్ణ అన్నారు. మంగళవారం దుమ్మగూడెం ప్రాజెక్ట్ పరిధిలోని భద్రాచలం సెక్టార్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల సందర్భంగా భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిడిపిఓ జ్యోతితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పనిచేయుచున్న అంగన్వాడి కార్యకర్తలు , ఆయాలు చిన్నారులకు రక్తహీనత కలగకుండా న్యూట్రిషన్ ఫుడ్ సక్రమంగా అందించాలని, గర్భిణీ స్త్రీలకు సమయానుకూలంగా బాలామృతం అందజేసి పుట్టబోయే బిడ్డ మంచి ఆరోగ్యంగా ఉండేలా గర్భిణీలు పలు జాగ్రత్తలు తీసుకునేలా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన బాలికలు అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు చంద్రకళ, అనసూయ మరియు బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన భాజాపా

**టీ మీడియా, మే 26 ,కురవి** :తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం దురదృష్టకరం.అని బిజెపి శ్రేణులు అన్నారు.

కురవి మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కురవి మండల బీజేపీ అధ్యక్షుడు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు సందర్శించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యాం సుందర్ శర్మ పాల్గొని మాట్లాడుతూ ధాన్యం కేంద్రాల వద్ద సరైన మౌలిక వసతులు లేకపోవడం, ధాన్యం తూకాల్లో జాప్యం, గన్నీ సంచుల కొరత, రైతులకు సమయానికి టోకెన్లు ఇవ్వకపోవడం,గన్ని సంచులలో నింపిన వడ్లను నిల్వ ఉండడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తీవ్రమైన ఎండలు వడ గాలుల నేపథ్యంలో ఆరోగ్య రీత్యారైతులు తమ పంటను రక్షించుకోవడానిక ిఆందోళన చెందుతుండగా ప్రభుత్వంమాత్రం స్పందించక పోవడం బాధాకరం. రైతులు రాత్రింబవళ్లు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నా అధికార యంత్రాంగం సరైన చర్యలు తీసుకోవడం లేదు. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో మాత్రమే రైతు ప్రేమ చూపిస్తూ, క్షేత్ర స్థాయిలో రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని బీజేపీ నాయకులు విమర్శించారు.తేమా శాతం 13 వచ్చిన కూడా ఇంకా నిర్లక్ష్యం వహిస్తున్నారుతక్షణమే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, లేకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీరామోజ్ నాగరాజు



కురవి మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి జిన్నె కృష్ణ, జిల్లా కార్యదర్శి జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడి రామకృష్ణ ,సీనియర్ నాయకులు కొనతం పెంటయ్య, జిన్నె నరేందర్ ,నిమ్మశెట్టి సత్యం ,కొత్త వెంకన్న, బీ నారాయణ, రమేష్ నాయక్, నాయకులు, కార్యకర్తలు , రైతులు పాల్గొన్నారు.

## రాత్రి సమయంలో

ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోడౌన్‌లో 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, కొత్తగూడెం, టేకులపల్లి, ఇల్లందు, చర్ల, సమ్మెట, బూర్గంపాడు, ఆళ్లపల్లి, గుండాల తదితర మండలాల నుంచి మొక్కజొన్న ఇక్కడికి వస్తోందని తెలిపారు.అన్‌లోడింగ్ ప్రక్రియ ఆలస్యం కాకుండా రాత్రివేళల్లో కూడా పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం తగిన లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు హమాలీలను నియమించాలని సూచించారు. గోడౌన్‌లో మొక్కజొన్న నిల్వల అన్‌లోడింగ్ తీరును, బస్తాలను భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పూర్తి నిల్వ సామర్థ్యాన్ని వినియోగించుకునేలా పంటను నిల్వ చేయాలని, ఎలాంటి నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిల్వ సామర్థ్యాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా మొక్కజొన్న బస్తాలను సాధ్యమైనంత ఎక్కువ ఎత్తులో పేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.హమాలీలతో మాట్లాడిన కలెక్టర్, ఒక్క లారీ అన్‌లోడింగ్‌కు ఎంత సమయం పడుతోంది, ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. హమాలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, పూర్తి స్థితిపై సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం మే నెలలో ప్రారంభమైన పనులు ఇప్పటివరకు పూర్తికాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, పనుల ఆలస్యానికి గల కారణాలను వివరంగా నివేదించాలని ఆదేశించారు. పనుల అమలులో జాప్యం చోటుచేసుకున్న కాంట్రాక్టర్లకు మెమోలు జారీ చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల వ్యయంతో మహిళా సాధికారతకు వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్లు, గదుల నిర్మాణం, మౌలిక సదుపాయాల పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు ఎప్పటిలోగా పూర్తి అవుతాయో అధికారులను ఆరాతీశారు. పనుల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సంఖ్యలో కార్మికులను నియమించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.భవనంలోని ప్రతి బ్లాక్‌ను అన్ని సౌకర్యాలతో సిద్ధం చేయాలని, స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని తీర్చిదిద్దాలని సూచించారు.ఈ పరిశీలనలో తాసిల్దార్ శిరీష, పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులు ఎదుర్కొనేందుకు కార్యాచరణ

ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులను మరింతగా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు.నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాలను వెంటనే డిమార్కేషన్ చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, ముంపుకు గురయ్యే రహదారులను ట్రాక్టర్లతో పూర్తిగా మూసివేయాలని తెలిపారు. కీలక ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసు సిబ్బందిని నియమిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్షణ చర్యలకు అవసరమైన అన్ని సామగ్రిపై వెంటనే ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి మండల స్థాయి బృందాల్లో స్థానిక యువత, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. దీంతో వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం మరింత సులభమవుతుందని తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో కూడా వరదల సమయంలో సమస్యలు తలెత్తే అవకాశమున్నందున ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు అన్ని గురుకుల విద్యాసంస్థలను పరిశీలించి ఎక్కడైనా నీటి ముంపు సమస్యలు ఉంటే ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వరదల సమయంలో ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు విడుదలయ్యే పరిస్థితుల్లో దిగువ మండలాలకు ఇరిగేషన్ శాఖ ముందస్తుగా సమాచారాన్ని అందించాలని తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి కొన్ని సందర్భాల్లో వరద నీటి ప్రవాహ వేగం చాలా అధికంగా ఉంటుందని, దీనిని కూడా అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. రాబోయే గంటలో ఎంత మేర వరద వచ్చే అవకాశం ఉందో ముందుగానే అంచనా వేయాలని తెలిపారు. తరలించేందుకు ఇబ్బందిగా ఉండే వృద్ధులను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాల ఆర్వోప్లాంట్లు

గడుస్తున్నా ఇప్పటికీ ఏర్పాటు చేయలేదు.

**ప్రమాణాలు పాటించకుంటే ఫిర్యాదు**

ప్రైవేటు ఆర్వో ప్లాంట్లలో ఫిల్టర్లు, యూవీ పరికరాలు సకాలంలో మార్చకపోవడంతో పాటు నీటి పరీక్షలు చేయడం లేదు. దీని వల్ల నీటిలో ఈ–కొలి, క్లెబ్సిల్లా లాంటి బ్యాక్టీరియా కలుస్తోంది. తక్కువ హైడ్రోజన్ సామర్థ్యం గల నీటి సరఫరా జరుగుతోంది. దీని వల్ల జనం డయేరియా, వాంతులు, కడుపునొప్పి బారిన పడుతున్నారు. ప్రైవేటు ఆర్వో ప్లాంట్ల నిర్వహణకు నిర్దేశిత ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్లాంటు పరిసరాల్లో చెత్త, మురుగునీరు ఉండకూడదని ఫిల్టర్లు, మెంబ్రేన్లు,యూవీపరికరాలుగడువులోగామార్చాలంటున్నారు. ప్రమాణాలు పాటించకుంటే జనం పుర, నగరపాలక సంస్థల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.